## గుంతల రోడ్డుకు మరమ్మతులు

కూకట్‌పల్లి, జూలై 30(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సమస్యలు పరిష్కరిస్తామని ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ అన్నారు. 119వ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ కాలనీలో రోడ్డు నంబర్ 1లో రోడ్డు గుంతలమయంగా మారింది. కాలనీవాసులు ఇచ్చిన సమాచారంతో రోడ్డును పరిశీలించిన వెంటనే జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులకు వివరించారు. దీంతో వారు వచ్చి రోడ్డుకు మరమ్మతులు చేశారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని డివిజన్ వాసులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మహంకాళినగర్ పర్యటనలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

## మహంకాళి నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ మహంకాళి నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం చాలాకాలం నుంచి పెండింగ్‌లో ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఆయన బుధవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని, వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానికులు శివరాజ్‌గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, సంతోష్, కాలనీవాసులు పాల్గొన్నారు.



మొక్కలు నాటే క్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 30(ఆంధ్రజ్యోతి): ఆక్సిజన్ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని లయన్ అన్నెం కోటిరెడ్డి అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్ ప్రాంగణంలో సనత్‌నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం 50 కబంద మొక్కలు నాటారు. నీడతో పాటు ఇతర మొక్కలతో పోలిస్తే కబంద మొక్కల నుంచి ఎక్కువ ఆక్సిజన్ దొరుకుతుందన్నారు. హాస్పిటల్ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు నీడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నాగమల్లేశ్వర్‌రావు, జీవీ రమణారెడ్డి, ఐస్‌క్రీం వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుజాత, నిర్మల, హాస్పిటల్ ఛైర్మన్ డా.కమలాకర్‌రావు, సీఈవో డా.యోబు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంత

## ప్రమాదకరంగా మూలమలుపు

కూకట్‌పల్లి, జూలై 30(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని నల్లచెరువు శేషాద్రినగర్ వైపు ఉన్న గేటు ఎదురుగా ఉన్న రోడ్డులో గుంత ప్రమాదకరంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మూలమలుపులో గుంత ఉండటంతో ద్విచక్రవాహనాలు అందులో పడే ప్రమాదం ఉంది. నల్లచెరువు పార్కు గేటు వద్ద ఉండటంతో ఉదయం, సాయత్రం ఎంతో మంది వ్యాయమం కోసం అదే రోడ్డులో ప్రయాణాలు సాగిస్తుంటారు. వరద నీటితో గుంత నిండితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని, మరమ్మతులు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# సగం సంపాదన అద్దెకే..!

- ఐటీ కారిడార్ పరిసర కాలనీల్లో పేదలపై అద్దెల భారం
- సింగిల్ బెడ్‌రూం ఇల్లు కావాలన్నా రూ.10వేల పైమాటే
- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



ఐటీ నిపుణులు, చిరుద్యోగులు పనిచేసే రహేజా మైండ్‌స్పేస్ సెజ్

అల్లాపూర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ఎక్కడెక్కడి నుంచో నగరానికి వలస వచ్చి హైటెక్ సిటీలోని ఐటీ కంపెనీల్లో సెక్యూరిటీ గార్డులు, హౌస్‌కీపింగ్ వంటి పనులు చేసుకుంటూ వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. రహేజా మైండ్‌స్పేస్ పార్క్, ఫీనిక్స్ సెజ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి వేవ్‌రాక్ ఇలా ఐటీ కారిడార్ అన్ని ప్రాంతాల్లోనూ సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెద్ద ఎత్తున ఉన్నాయి. ఐటీ నిపుణులతో పాటు చిన్నచిన్న ఉద్యోగాలకు కూడా ఈ ఐటీ కారిడార్ నెలవు కావడంతో పరిసర ప్రాంతాలలో ఇళ్లకు డిమాండ్ భారీగా పెరిగింది. వృత్తి నైపుణ్యం(స్కిల్డ్ జాబ్స్) కలవారికి జీతాలు ఎక్కువ కాబట్టి ఇంటి అద్దెలు పెద్ద సమస్య కాదు. కానీ చిరుద్యోగులకు మాత్రం ఒక్క గది అద్దెకు తీసుకోవాలన్నా రూ.4 వేల వరకు చెల్లించాల్సి వస్తుంది. సింగిల్ బెడ్‌రూం పోర్షన్ అద్దెకు తీసుకుంటే హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలలో రూ.10 వేల నుంచి 14 వేల వరకు అద్దె చెల్లించాల్సి వస్తుంది.

### అవసరమే అవకాశంగా..

మినీ టోక్యో నగరాన్ని తలపిస్తున్న పర్వత్ నగర్, తులసీ నగర్, జనప్రియ నగర్, వివేకానంద నగర్, అల్లాపూర్‌లోని పలు కాలనీలలో చిన్న చిన్న ప్లాట్లలోనే బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. అగ్గిపెట్టెల్లాంటి గదులు నిర్మించి భారీ స్థాయిలో అద్దెలు వసూలు చేస్తున్నారు. జనాభా ఎక్కువ కావడంతో డ్రైనేజీ సమస్యలు, నీటి కొరత కాస్త ఎక్కువగానే ఉంటాయి. అయినా కార్యాలయాలకు దగ్గరగా ఉండొచ్చని భావించే వారి అవసరాలను ఇళ్ల యజమానులు క్యాష్ చేసుకుంటున్నారు. సర్కారు డబుల్ బెడ్రూం ఇళ్లంటూ ఏర్పాట్లు చేసినా అవి అందరి అవసరాలు తీర్చే స్థాయిలో లేకపోవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. దిగ్గజ కంపెనీలకు రాయితీలు ఇచ్చినట్లుగానే ఉపాధి కోసం ఇక్కడికి వచ్చే వారికి ఆవాస ప్రణాళిక ఉంటే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకోసం కనీసం సింగిల్ రూం క్వార్టర్స్ ఏర్పాటు చేసి సబ్సిడీ అద్దెలతో చిరుద్యోగులకు ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అంటున్నారు.

### క్వార్టర్స్ ఏర్పాటు చేయాలి



ఓ ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్నాను. వరంగల్ జిల్లా పర్వతగిరికి చెందిన వాళ్లం. కుటుంబం కాస్త పెద్దది కావడంతో మాకు డబుల్ బెడ్‌రూం ఇల్లు అవసరం. కానీ సింగిల్ బెడ్‌రూం ఇంటికే సగం జీతం చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఒక ప్రణాళిక రచించి క్వార్టర్స్ ఏర్పాటు చేస్తే మాలాంటి ఎంతో మంది చిరుద్యోగులకు సౌకర్యంగా ఉంటుంది.

- వీరన్న, సెక్యూరిటీ గార్డు, హైటెక్ సిటీ

### రాయితీలతో అద్దె ఇళ్లు ఇవ్వాలి



ఇక్కడ అద్దెలు చాలా ఎక్కువ. సొంత ఊరిలో ఇల్లు ఉన్నా పిల్లల చదువుల కోసం ఇక్కడ ఉండాల్సి వస్తోంది. ఇంతింత అద్దెలు కడుతూ జీవనం సాగించాలంటే భారంగా ఉంది. ప్రభుత్వం పెద్ద కంపెనీలకు రాయితీలు ఇచ్చినట్టే చిరుద్యోగులకు రాయితీలతో అద్దె ఇళ్లు సమకూర్చితే బాగుంటుంది.

- జీవన్, కార్పెంటర్, పర్వత్‌నగర్



బాస్కెట్‌బాల్ కోచ్ అంజిబాబుతో మాట్లాడుతున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్



కమిషనర్ ఆదేశాలతో ఇందూ రోడ్డులో మట్టికుప్పలు తొలగిస్తున్న సిబ్బంది

# కేపీ హెచ్‌బీలో నగర కమిషనర్ పర్యటన

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 30(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వాహణలో ఏ మాత్రం రాజీపడవద్దని ఉద్యోగులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. ఈ మేరకు మూసాపేట్ సర్కిల్ కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లో బుధవారం ఆయన పర్యటించారు. మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించి మెరుగైన ఫలితాలు వచ్చేలా చూడాలని జడ్సీ అపూర్వ్ చౌహాన్, డీసీ ఇస్లావత్ సేవకు సూచనలు చేశారు. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల పేరుకుపోయిన వ్యర్థాలు, చెత్తాచెదారంను తక్షణమే తొలగించాలన్నారు. ఇందూ రోడ్డును చూసి మట్టి కుప్పలను తొలగించాలని ఆదేశించడంతో వెంటనే క్లియర్ చేయించారు. జీహెచ్ఎంసీ గ్రౌండ్‌ను చూసి ఇక్కడ క్రీడల గురించి కోచ్ అంజిబాబును అడిగి వివరాలు తెలుసుకున్నారు. దోమలు వృద్ధి చెందకుండా యాంటీలార్వాతో పాటు ఫాగింగ్ చేయాలన్నారు. కమిషనర్ రాకతో వెటర్నరీ సిబ్బంది కాలనీలోని కుక్కలను పట్టుకొని తీసుకెళ్లారు. కమిషనర్ పర్యటనతో మా కాలనీకి మంచి రోజులు వచ్చాయని, అడహక్ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవోహెచ్ డా.కార్తీక్, ఎస్ఆర్‌పీ శ్రీనివాస్, పీవో ఇంద్రసేన, కాలనీ అడహక్ కమిటీ సభ్యులు బస్వి అంజిబాబు, బత్తుల హరిబాబు, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, పొడుగు అప్పారావు, బత్తుల వేణుబాబు, అల్లం వెంకటేశ్వరరావు, తోట మల్లేశం, తెల్లపల్లి అనిల్, తుమ్మల వెంకటరత్నం పాల్గొన్నారు.



ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

## ఉషాముళ్లపూడి రోడ్డులో ఆక్రమణల తొలగింపు

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ఉషాముళ్లపూడి రోడ్డులో రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న షెడ్లను బుధవారం జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు జేసీబీలతో తొలగించారు. ట్రాఫిక్ జామ్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ తొలగింపు చర్యలు చేపట్టారు. ఓ ప్రైవేటు స్థలం అనుకుని ఏర్పాటు చేసిన పలు దుకాణాలను కూల్చివేశారు. మళ్లీ దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడుతున్న సంఘం సభ్యులు

## మంత్రి జూపల్లిని కలిసిన పాలమూరు బిడ్డల సంక్షేమ సంఘం సభ్యులు

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): పట్నంలో పాలమూరు బిడ్డల సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వారు మంత్రికి వివరించి, పాలమూరు బిడ్డల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎంఏ కరీమ్, ప్రధాన కార్యదర్శి గోపాల్, రవీందర్, బంగారి శ్రీను, మహేష్ పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 30(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 45, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 55, బజ్జి మిర్చి 65, కాకరకాయ 26, బీరకాయ 40, క్యాబేజీ 15, బీన్స్ 60, క్యారెట్ 40, గోబి పువ్వు 20, దొండకాయ 35, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 47, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 13, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## రోడ్లు, పార్కులను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు కొంత మంది రోడ్లను, పార్కులను కబ్జా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే గాంధీని వివేకానందనగర్‌లోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. హెచ్ఎండీఏ అప్రోల్ లేఔట్‌లో మూడు పార్కులను, రోడ్లను కొంతమంది కబ్జా చేస్తున్నారని, వారినుంచి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జూబ్లీఎన్‌క్లేవ్ కాలనీలోని పార్కులు, రోడ్లను కబ్జా చేస్తున్న వారు ఎంతటివారైన ఉపేక్షించే ప్రసక్తే లేదని, కబ్జాదారుల నుంచి ప్రభుత్వ స్థలాన్ని రక్షిస్తామని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే విమర్శిస్తారా?



మాజీ కార్పొరేటర్ రంగారావు

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవిపై అధికార పార్టీ నాయకులు విమర్శలు చేయడం సరికాదని వివేకానందనగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. వివేకానందనగర్ కాలనీ అనుపక హాస్పిటల్ వెనుక రోడ్డు గుంతలతో ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఈ రోడ్డుకు పది నెలల క్రితమే నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదన్నారు. దీనిపై జోనల్ కమిషనర్‌ను కార్పొరేటర్ కలిసి పనులు ప్రారంభించాలని కోరితే అధికార పార్టీ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. డివిజన్ అభివృద్ధికి కార్పొరేటర్ కట్టుబడి ఉన్నారని, అందరూ సహకరించాలని కోరారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డా.పరావస్తు ఆనందరామన్ తదితరులు

## ఫిజిక్స్ వాలా నేషనల్ ఎడ్యుకేషన్ టెస్ట్ బ్రోచర్ ఆవిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 30(ఆంధ్రజ్యోతి): ఫిజిక్స్ వాలా నేషనల్ స్కాలర్‌షిప్ కమ్ అడ్మిషన్ టెస్ట్ బ్రోచర్‌ను బుధవారం కూకట్‌పల్లి బ్రాంచిలో అకడమిక్ డైరెక్టర్ డా.పరావస్తు ఆనందరామన్ ఆవిష్కరించారు. ఈ ఏడాది అక్టోబరులో నిర్వహించనున్న ఎగ్జామ్‌కు దేశ వ్యాప్తంగా ఉన్న ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు హాజరు కావచ్చన్నారు. ప్రతిభ కనబర్చిన స్టూడెంట్స్‌కు జేఈఈ, నీట్ బ్రిడ్జి కోర్సులతో పాటు ఇంటర్‌లో ఉచిత విద్యను అందిస్తామన్నారు. గత ఏడాది 5,400 స్కూల్స్ నుంచి 1.92 మిలియన్ స్టూడెంట్స్ ఎగ్జామ్ రాశారన్నారు. రూ.153 కోట్ల విలువైన స్కాలర్‌షిప్స్ అందించామని, ఈ ఏడాది రూ.200 కోట్ల విలువైన విద్యను ఉచితంగా అందించాలని నిర్ణయించామన్నారు. బిజినెస్ హెడ్ పోలం శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సన్నే జ్యోతి, అసోసియేట్ బిజినెస్ హెడ్ మొహ్మద్ తౌఫిక్ రెహ్మాన్ పాల్గొన్నారు.

## చెరువుల సందరీకరణ పనులు పూర్తిచేయాలి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): చెరువుల సందరీకరణ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చెరువుల సుందరీకరణ, చేపట్టాల్సిన పనులపై ఇరిగేషన్ అధికారులు, కార్పొరేటర్లతో బుధవారం మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు రఘునాథ్‌రెడ్డిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మట్లాడుతూ.. చెరువుల సందరీకరణలో అలసత్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువుల పరిరక్షణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కబ్జాలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



విజయానంద్‌కు శుభాకాంక్షలు చెబుతున్న హోంగార్డులు

## శుభాకాంక్షలు

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ హోమ్ గార్డ్ ఆర్గనైజేషన్‌కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయానంద్‌ను సైబరాబాద్ హోమ్‌గార్డ్స్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హోంగార్డ్స్ సమస్యలు ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు వివరించి పరిష్కరించాలని కోరారు. కారుణ్య నియామకాలు, హెల్త్‌కార్డు, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జంగయ్య, బుచ్చయ్య, మన్మధరావు, గోపాల్, మల్లేష్, హోంగార్డులు పాల్గొన్నారు.

# మాటల్లోనే ఆహ్లాదం..!

- చెరువుల సుందరీకరణంటూ నేతల ప్రగల్భాలు
- మాటలు చెప్పడం.. ఆపై మర్చిపోవడం
- అధ్వానంగా మారిన చాకలిచెరువు
- మురుగు, దోమల సమస్యతో ప్రజలు సతమతం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

చందాననగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తామంటూ ప్రజాప్రతినిధులు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి. చెరువుల సుందరీకరణ సంగతి పక్కనపెడితే కనీసం వాటిల్లో పేరుకుపోతున్న గుర్రపు డెక్కను తొలగించే వారే లేరు. పలు చెరువుల్లో గుర్రపు డెక్క ఏపుగా పెరిగి దోమలకు స్థావరాలుగా మారుతున్నాయి. దీంతో ప్రజారోగ్యం గాడితప్పే ప్రమాదం ఉంది. ఇదీ హైటక్ నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలోని రాజీవ్ ఆరంభ టౌన్‌షిప్-సురభీకాలనీ మధ్యలో ఉన్న చాకలి చెరువు దుస్థితి. చెరువులో గుర్రపు డెక్కతో పాటు మురుగునీరు చేరుతుండటంతో అపరిశుభ్రంగా మారింది. తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది.

### దోమలతో ఇబ్బందులు..

సాయంత్రం అయిందంటే దోమల బెడదతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్లలోని పలు కాలనీలకు చెందిన మురుగు నీరు పాపిరెడ్డి కాలనీ నుంచి ఈ చెరువులోకి వస్తుంది. దీంతో గోపీనగర్, రాజీవ్‌ఆరంభ టౌన్‌షిప్, సురభీకాలనీ, రాజీవ్ గృహకల్ప, సందయ్యనగర్ ఆదర్శనగర్, పాపిరెడ్డినగర్ కాలనీలతో పాటు పలు కాలనీల వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యాధుల బారిన పడుతుండటంతో కష్టపడి సంపాదించిన సొమ్ము ఆస్పత్రుల పాలవుతుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాపతినిధులు స్పందించి చెరువులోని గుర్రపు డెక్కను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

చాకలిచెరువులో పెరిగిన గుర్రపు డెక్క



# అల్లాపూర్ పీఎస్ పరిధిలో కార్డన్ సెర్చ్



కార్డన్ సెర్చ్‌లో భాగంగా ఓ ఇంట్లో తనిఖీ చేస్తున్న పోలీసులు

అల్లాపూర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ పీఎస్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో బుధవారం సాయంత్రం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సైబరాబాద్ సీపీ ఉత్తర్వులను అనుసరించి ఈ సెర్చ్ నిర్వహించినట్టు సీఐ వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 943 కుటుంబాలకు చెందిన 2,407 మందిని ప్రశ్నించారని, అందులో యూపీకి చెందిన 651 మంది, బీహార్ 324, రాజస్థాన్ 121, మధ్యప్రదేశ్ 52, మహరాష్ట్ర 38, ఇతర రాష్ట్రాల వారు 1,221 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ సెర్చ్‌లో భాగంగా మొత్తం 200 వాహనాలను తనిఖీ చేసి 82 చలానాలు విధించారు. 7 వాహనాలను జప్తు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో డీసీపీ, ఇద్దరు ఏసీపీలు, 12 మంది ఇన్‌స్పెక్టర్లు, 21 మంది ఎస్ఐలు, ఐదుగురు ఏఎస్ఐలు, 173 మంది హెడ్ కానిస్టబుళ్లు, పోలీస్ కానిస్టేబుల్, హోం గార్డులు పాల్గొని 32 బృందాలుగా ఏర్పడి సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.



టీఎన్ నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు

## అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

మియాపూర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ టీఎన్ నగర్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులతో కలిసి బుధవారం పాదయాత్ర చేశారు. కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తిచేయాలని అధికారులను కోరారు. మిగిలిన పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డుకు మరమ్మతులు

కూకట్‌పల్లి, జూలై 30(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సమస్యలు పరిష్కరిస్తామని ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ అన్నారు. 119వ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ కాలనీలో రోడ్డు నంబర్ 1లో రోడ్డు గుంతలమయంగా మారింది. కాలనీవాసులు ఇచ్చిన సమాచారంతో రోడ్డును పరిశీలించిన వెంటనే జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులకు వివరించారు. దీంతో వారు వచ్చి రోడ్డుకు మరమ్మతులు చేశారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని డివిజన్ వాసులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, యాదగిరి పాల్గొన్నారు.



మహంకాళినగర్ పర్యటనలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

## మహంకాళి నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ మహంకాళి నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం చాలాకాలం నుంచి పెండింగ్‌లో ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఆయన బుధవారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని, వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానికులు శివరాజ్‌గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, సంతోష్, కాలనీవాసులు పాల్గొన్నారు.




ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

## ఉషాముళ్లపూడి రోడ్డులో ఆక్రమణల తొలగింపు

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ఉషాముళ్లపూడి రోడ్డులో రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న షెడ్లను బుధవారం జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు జేసీబీలతో తొలగించారు. ట్రాఫిక్ జామ్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ తొలగింపు చర్యలు చేపట్టారు. ఓ ప్రైవేటు స్థలం అనుకుని ఏర్పాటు చేసిన పలు దుకాణాలను కూల్చివేశారు. మళ్లీ దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతల రోడ్లు.. మురుగు కంపు

### టీఎన్‌జీవో కాలనీలో అధ్వానంగా రోడ్లు, పారిశుధ్యం

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

రాయదుర్గం, జూలై 30(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టీఎన్‌జీవో కాలనీలో గుంతల రోడ్లు, పొంగుతున్న డ్రైనేజీ మురుగుతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు, డ్రైనేజీ నీరు గుంతల్లోకి చేరి నిల్వవుండటంతో రోడ్లు మరింత అధ్వానంగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్లపై రాకపోకలు సాగించలేకపోతున్నామని, ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు చెబుతున్నారు. రోజుల తరబడి నీరు నిల్వవుండటంతో దోమలు విజృంభిస్తున్నాయని, కంటిమీద కునుకు ఉండటం లేదని అంటున్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి స్పందన లేదని, ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని రోడ్లకు మరమ్మతులు చేయడంతో పాటు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.







టీఎన్‌జీవో కాలనీలో రోడ్లపై నిలిచిన వర్షం నీరు

**సమస్యను పరిష్కరించాలి**

చాలా కాలంగా కాలనీలో డ్రైనేజీ మురుగు రోడ్లపై పొంగిపొర్లుతోంది. మరోవైపు గుంతల రోడ్లతో ఇబ్బందులు పడుతున్నాం. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. రోజుల తరబడి వర్షాలు పడటంతో సమస్య మరింత జటిలంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

**- గడ్డం జంగయ్య, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు**

## సుబ్రహ్మణ్యస్వామికి తిరునక్షత్ర పూజలు

భెల్‌కాలనీ, జూలై 30(ఆంధ్రజ్యోతి): పర్వదినం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం తిరునక్షత్ర పూజలు, ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం గర్భాలయంలో స్వామివారి మూల విగ్రహాలకు విశేష ఫలపంచామృతాభిషేకం, విశేష అర్చన షష్టి మహోత్సవం నిర్వహించారు. స్వామివారి మహామండపంలో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం జరిపించారు.

## ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్ట్

చందానగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగల ముఠాను చందానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గాజుల రామారం రోడ్డు మేస్త్రీనగర్‌కు చెందిన శుభమ్ సింగ్(21), మహమ్మద్ అన్వర్(20) క్యాటరింగ్ పని చేస్తుండగా, దర్మేంద్రకున్వర్ (20) చదువుకుంటున్నాడు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి బుధవారం అరెస్టు చేశారు. గంగారం హనుమాన్ దేవాలయం హుండీ, హుడాకాలనీ సాయిబాబా ఆలయంలో రెండు హుండీలు, మియాపూర్ శివాలయంలో హుండీలను పగులగొట్టి అందులో ఉన్న నగదు చోరీ చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద ఉన్న బంగారు, వెండి వస్తువులతో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# చెరువుల సుందరీకరణ పనులు పూర్తిచేయాలి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): చెరువుల సుందరీకరణ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చెరువుల సుందరీకరణ, చేపట్టాల్సిన పనులపై ఇరిగేషన్ అధికారులు, కార్పొరేటర్లతో బుధవారం మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు రఘునాథ్‌రెడ్డిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మట్లాడుతూ.. చెరువుల సుందరీకరణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువుల పరిరక్షణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కబ్జాలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ



మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడుతున్న సంఘం సభ్యులు

## మంత్రి జూపల్లిని కలిసిన పాలమూరు బిడ్డల సంక్షేమ సంఘం సభ్యులు

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): పట్నంలో పాలమూరు బిడ్డల సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వారు మంత్రికి వివరించి, పాలమూరు బిడ్డల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎంఏ కరీమ్, ప్రధాన కార్యదర్శి గోపాల్, రవీందర్, బంగారి శ్రీను, మహేష్ పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరయ్య

భెల్‌కాలనీ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ఐక్య పోరాటాలతోనే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నుంచి కాపాడుకోగలమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య అన్నారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన సీఐటీయూ అనుబంధ సంస్థ బీహెచ్‌ఈఎల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరముందన్నారు. అన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమల బలోపేతానికి కార్మికులు, యూనియన్ సభ్యులు కృషి చేయాలని సూచించారు. పరిశ్రమలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశ్రమల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.రాజయ్య, నాయకులు పెంటయ్య, శ్రీనివాస్, నాగులు, భాషా, వీరన్‌రావు, కుమారస్వామి, రమేష్, నగేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

### నూతన కార్యవర్గం..

సీఐటీయూ బీహెచ్‌ఈఎల్ శాఖకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.వీరయ్య, గౌరవాధ్యక్షుడిగా కే.రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెంటయ్య, ఉపాధ్యక్షుడిగా కుమారస్వామి ఎన్నికయ్యారు.



ట్రాఫిక్‌ను ఆపి దివ్యాంగుడిని రోడ్డు దాటిస్తున్న ట్రాఫిక్ హోంగార్డు అశోక్‌కుమార్

## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ హోంగార్డు

హైదరాబాద్ సిటీ, జూలై 30(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో కొండాపూర్ ఒకటి. అక్కడ పాదచారులు రోడ్డు దాటాలంటేనే హడలిపోతుంటారు. అలాంటిది దివ్యాంగుల పరిస్థితి మరీ దారుణం. ఈ నేపథ్యంలో సీఆర్ ఫౌండేషన్ వద్ద రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తున్న ఓ దివ్యాంగుడిని గుర్తించిన ట్రాఫిక్ హోంగార్డు అశోక్‌కుమార్ ట్రాఫిక్‌ను ఆపి అతన్ని జాగ్రత్తగా రోడ్డు దాటించాడు. మానవత్వం చాటుకున్నాడంటూ హోంగార్డు అశోక్‌కుమార్‌ను పలువురు ప్రశంసించారు.

## పార్టీ అవకాశమిస్తే పోటీ చేస్తా: ఉపేందర్‌రెడ్డి

బంజారాహిల్స్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేస్తానని సిటీ గ్రంథాలయ చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం కమలాపురి కాలనీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు హై కమాండ్ అవకాశం ఇస్తే పోటీ చేస్తానన్నారు. టీ-హోప్ ఎన్జీవో సంస్థతో జూబ్లీహిల్స్‌లో పనిచేసి పేద మహిళలకు ఆర్థిక తోడ్పాటునందించానన్నారు. కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంక్ ఉన్నప్పటికీ కొన్ని స్వీయ తప్పిదాల వల్లనే ఓటమి చెందామన్నారు. ఉప ఎన్నికలో ఈ తప్పిదాలు జరగకుండా అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

బోరబండ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి పిలుపునిచ్చారు. రహ్మత్‌నగర్ డివిజన్ హెచ్‌ఎఫ్‌నగర్ ఫేజ్-2 ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్‌స్థాయి సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ, బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డా.పరవస్తు ఆనందరామన్ తదితరులు

## ఫిజిక్స్ వాలా నేషనల్ ఎడ్యుకేషన్ టెస్ట్ బ్రోచర్ ఆవిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 30(ఆంధ్రజ్యోతి): ఫిజిక్స్ వాలా నేషనల్ స్కాలర్‌షిప్ కమ్ అడ్మిషన్ టెస్ట్ బ్రోచర్‌ను బుధవారం కూకట్‌పల్లి బ్రాంచిలో అకడమిక్ డైరెక్టర్ డా.పరవస్తు ఆనందరామన్ ఆవిష్కరించారు. ఈ ఏడాది అక్టోబరులో నిర్వహించనున్న ఎగ్జామ్‌కు దేశవ్యాప్తంగా ఉన్న ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు హాజరు కావచ్చన్నారు. ప్రతిభ కనబర్చిన స్టూడెంట్స్‌కు జేఈఈ, నీట్ బ్రిడ్జి కోర్సులతో పాటు ఇంటర్‌లో ఉచిత విద్యను అందిస్తామన్నారు. గత ఏడాది 5,400 స్కూల్స్ నుంచి 1.92 మిలియన్ స్టూడెంట్స్ ఎగ్జామ్ రాశారన్నారు. రూ.153 కోట్ల విలువైన స్కాలర్‌షిప్స్ అందించామని, ఈ ఏడాది రూ.200 కోట్ల విలువైన విద్యను ఉచితంగా అందించాలని నిర్ణయించామన్నారు.

## రోడ్లు, పార్కులను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు కొంతమంది రోడ్లను, పార్కులను కబ్జా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీని వివేకానందనగర్‌లోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. హెచ్‌ఎండీఏ అప్రోల్ లేఔట్‌లో మూడు పార్కులను, రోడ్లను కొంతమంది కబ్జా చేస్తున్నారని, వారినుంచి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జూబ్లీఎన్‌క్లేవ్ కాలనీలోని పార్కులు, రోడ్లను కబ్జా చేస్తున్న వారు ఎంతటివారైన ఉపేక్షించే ప్రసక్తే లేదని, కబ్జాదారుల నుంచి ప్రభుత్వ స్థలాన్ని రక్షిస్తామని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే విమర్శిస్తారా?

- మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

హైదర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవిపై అధికార పార్టీ నాయకులు విమర్శలు చేయడం సరికాదని వివేకానందనగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. వివేకానందనగర్ కాలనీ అనుపక హాస్పిటల్ వెనుక రోడ్డు గుంతలతో ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఈ రోడ్డుకు పది నెలల క్రితమే నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదన్నారు. దీనిపై జోనల్ కమిషనర్‌ను కార్పొరేటర్ కలిసి పనులు ప్రారంభించాలని కోరితే అధికార పార్టీ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. డివిజన్ అభివృద్ధికి కార్పొరేటర్ కట్టుబడి ఉన్నారని, అందరూ సహకరించాలని కోరారు.

## రోజ్‌గార్ యోజనతో నూతన ఉద్యోగులకు మేలు

- విశాల్ అగర్వాల్

హైటెక్ సిటీ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): రేపటి నుంచి కేంద్రం ప్రవేశపెడుతున్న ప్రధానమంత్రి విక్షిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకంతో కొత్తగా ఉద్యోగాల్లో చేరిన యువతకు మేలు జరుగుతుందని సంగారెడ్డి రీజినల్ కార్యాలయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ విశాల్ అగర్వాల్ తెలిపారు. బుధవారం మాదాపూర్ హైటెక్స్ సమీసపంలోని కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఉద్యోగంలో చేరిన వారు నిరంతరం ఆరు నెలలపాటు విధులు నిర్వహించాలని, అనంతరం పీఎఫ్ సభ్యుడైన వారికి కేంద్ర కార్మిక శాఖ ప్రోత్సాహంగా రెండుసార్లు రూ.7,500 చొప్పున రూ.15 వేలు ఇస్తుందన్నారు. సమావేశంలో రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ 2 కమిషనర్లు ఎం.దుర్గా ప్రసాద్, డీజీకే పావని, అనూషరెడ్డి, దిలీప్ మీనా పాల్గొన్నారు.

# మాటల్లోనే ఆహ్లాదం..!

- చెరువుల సుందరీకరణంటూ నేతల ప్రగల్భాలు
- మాటలు చెప్పడం.. ఆపై మర్చిపోవడం
- అధ్వానంగా మారిన చాకలిచెరువు
- మురుగు, దోమల సమస్యతో ప్రజలు సతమతం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

చందానగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తామంటూ ప్రజాప్రతినిధులు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి. చెరువుల సుందరీకరణ సంగతి పక్కనపెడితే కనీసం వాటిల్లో పేరుకుపోతున్న గుర్రపు డెక్కను తొలగించే వారే లేరు. పలు చెరువుల్లో గుర్రపు డెక్క ఏపుగా పెరిగి దోమలకు స్థావరాలుగా మారుతున్నాయి. దీంతో ప్రజారోగ్యం గాడితప్పే ప్రమాదం ఉంది. ఇదీ హైటెక్ నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలోని రాజీవ్ ఆరంభ టౌన్‌షిప్-సురభీకాలనీ మధ్యలో ఉన్న చాకలి చెరువు దుస్థితి. చెరువులో గుర్రపు డెక్కతో పాటు మురుగునీరు చేరుతుండటంతో అపరిశుభ్రంగా మారింది. తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది.

### దోమలతో ఇబ్బందులు..

సాయంత్రం అయిందంటే దోమల బెడదతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్లలోని పలు కాలనీలకు చెందిన మురుగు నీరు పాపిరెడ్డి కాలనీ నుంచి ఈ చెరువులోకి వస్తుంది. దీంతో గోపీనగర్, రాజీవ్‌ఆరంభ టౌన్‌షిప్, సురభీకాలనీ, రాజీవ్ గృహకల్ప, నందయ్యనగర్ ఆదర్శనగర్, పాపిరెడ్డినగర్ కాలనీలతో పాటు పలు కాలనీల వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యాధుల బారిన పడుతుండటంతో కష్టపడి సంపాదించిన సొమ్ము ఆస్పత్రుల పాలవుతుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాపతినిధులు స్పందించి చెరువులోని గుర్రపు డెక్కను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

చాకలిచెరువులో పెరిగిన గుర్రపు డెక్క



# అల్లాపూర్ పీఎస్ పరిధిలో కార్డన్ సెర్చ్



కార్డన్ సెర్చ్‌లో భాగంగా ఓ ఇంట్లో తనిఖీ చేస్తున్న పోలీసులు

అల్లాపూర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ పీఎస్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో బుధవారం సాయంత్రం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సైబరాబాద్ సీపీ ఉత్తర్వులను అనుసరించి ఈ సెర్చ్ నిర్వహించినట్టు సీఐ వెంకటొరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 943 కుటుంబాలకు చెందిన 2,407 మందిని ప్రశ్నించారని, అందులో యూపీకి చెందిన 651 మంది, బిహార్ 324, రాజస్థాన్ 121, మధ్యప్రదేశ్ 52, మహరాష్ట్ర 38, ఇతర రాష్ట్రాల వారు 1,221 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ సెర్చ్‌లో భాగంగా మొత్తం 200 వాహనాలను తనిఖీ చేసి 82 చలానాలు విధించారు. 7 వాహనాలను జప్తు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో డీసీపీ, ఇద్దరు ఏసీపీలు, 12 మంది ఇన్‌స్పెక్టర్లు, 21 మంది ఎస్‌ఐలు, ఐదుగురు ఏఎస్‌ఐలు, 173 మంది హెడ్ కానిస్టబుళ్లు, పోలీస్ కానిస్టేబుల్, హోం గార్డులు పాల్గొని 32 బృందాలుగా ఏర్పడి సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

**SUMMONS ISSUED UNDER SECTION 120 OF THE TELANGANA COOPERATIVE SOCIETIES ACT OF 1964.**

**Present Sri R. Ravi Chander, Assistant Registrar Field, Rajendranagar, O/o JR/DCO) Ranga Reddy District.**

**ARC NO 10/2024** Date: 24-07-2025

The Eenadu Cooperative Urban Bank Ltd., Chandanagar represented by its Managing Director, H.No. 2-57/4/1, A.K.Plaza, 1st Floor, Chanda Nagar, R.R.District, Hyderabad-50 ..... Plaintiff

And

1.**Cheruku Enterprises Represented by** Sri C.Srinivas Reddy, S-2, Malyadri Apartments, Road No. 12, Banjarahills, Hyderabad.

2. **Sri M.Chinna Redappa, S/o M.Lakshmaiah,** Plot No. 591, Vivekanandanagar Colony, Kukatpally, Hyderabad-500072.

3. **Sri P.Y.Kondal Rao,** Flat No.102, 1st Floor, Plot No. 1-7-121/E/19, Srinivasa Towers, Kamalanagar A.S.Rao Nagar, Hyderabad. ....Defendants

Whereas, the Eenadu Cooperative Urban Bank Ltd., Chandanagar has filed a reference Under Section 71(1) of the TCS Act, 1964 against Cheruku Enterprises and (2) others for the recovery of the amount of Rs. 47,68,648-as on 31-12-2006 with future interest due from the defendants.

You are here by summoned to appear before the undersigned either in person or through advocate on 14-08-2025 at 02-00 PM at the O/o the District Coop. Officer, Ranga Reddy District, 2nd Floor, Integrated District Office Complex, Kongara Kalan, Ibrahimpatnam (M), Ranga Reddy District with out fail.

You are further informed not to leave the premises of this court on the said day of hearing without permission of the undersigned. You are required to be present on the said date of hearing with such documents and witnesses on which you rely to dispute about your liability in this claim.

Take notice that this is a final chance and if you fail to attend the court on the aforesaid date, the claim shall be decided on the basis of the evidence adduced and shall be decided ex-parte.

Take notice that disobedience of summons amounts to punishment under Section 79 of TCS Act 1964.

**ISSUED UNDER MY SEAL AND SIGNATURE ON THIS TWENTY FOURTH DAY OF JULY 2025**

**Arbitrator / Assistant Registrar/field**
**Rajendranagar O/o the District Cooperative Officer**
**Ranga Reddy District**

# వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం

- పార్కులు, ఖాళీ స్థలాలు, అటవీ ప్రాంతాల్లో నాటేందుకు ఏర్పాట్లు
- ప్రజలకు ఉచితంగా పంపిణీ

కుత్బుల్లాపూర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్ఠాత్మక కార్యక్రమం వన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు గాజులరామారం సర్కిల్ అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. డీసీ మల్లారెడ్డి, ఇన్‌చార్జి అధికారి విజయరాణిల ఆధ్వర్యంలో చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ అటవీ ప్రాంతంలోని నర్సరీలో మొక్కలను పెంచుతున్నారు. మరోవారం రోజుల్లో గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్ల పరిధిలో పెంచిన మొక్కలను నాటించే కార్యక్రమం చేపట్టనున్నారు. ఆయా డివిజన్ల పరిధిలోని పార్కులు, ఖాళీ స్థలాలు, అటవీ ప్రాంతాలతో పాటు రోడ్ల డివైడర్ల మధ్యలో ఈ మొక్కలను నాటనున్నారు.


హెచ్ఎంటీ నర్సరీలో సిద్ధంగా ఉన్న మొక్కలు

### ఎక్కడెక్కడంటే...

గాజులరామారం సర్కిల్ పరిధి షిర్డీ హిల్స్‌లోని రెండు పార్కుల్లో పూలు, అలంకరణ, ఇతర మొక్కలను నాటించేందుకు ఇప్పటికే చదును చేసి సిద్ధం చేశారు. గాయత్రి నగర్ లేఅవుట్‌లో 20 వేలు, సూరారం డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో 10 వేల సీతాఫలాలు, నేరేడు పండ్ల మొక్కలను అటవీ శాఖాధికారుల సమక్షంలో నాటించనున్నారు. అదే విధంగా ఐడీపీఎల్ చౌరస్తా నుంచి సూరారం కట్టమైసమ్మ వరకు, ఉషోదయ టవర్స్ నుంచి గాజులరామారం చిత్తారమ్మ ఆలయం వరకు ఉన్న డివైడర్ల మధ్యలో 50 వేల మొక్కలను నాటించేందుకు పూనుకున్నారు. అలాగే, ప్రజలెవరైనా మొక్కలు నాటించాలనుకుంటే తమను సంప్రదిస్తే ఉచితంగా అందజేస్తామని అధికారులు తెలిపారు.

### ప్రతి మొక్కనూ పరిరక్షించాలి



రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సూచనల మేరకు గాజులరామారం సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్ల పరిధిలో 1.25 లక్షలకు పైగా మొక్కలు నాటనున్నాం. నాటిన ప్రతి మొక్కనూ పరిరక్షించేలా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎవరైనా ప్రజలు మొక్కలను పెంచాలనుకుంటే మా కార్యాలయంలో సంప్రదిస్తే ఉచితంగా ఇస్తాం.

-విజయరాణి, వనమహోత్సవం ఇన్‌చార్జి


డ్రమ్ములో ఉన్న నిల్వ నీటిని తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

## దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

పేట్‌బషీరాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో రంగారెడ్డినగర్ డివిజన్‌లో రెండు రోజులుగా శానిటేషన్, ఎంటమాలజీ, యూసీడీ అధికారులు కలిసి ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ బి.ఉమారాణి తెలిపారు. డివిజన్‌లోని నెహ్రూనగర్‌లో బుధవారం అధికారులు ఇంటింటికీ వెళ్లి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించడంతో పాటు ఇళ్లలోని డ్రమ్ములు, ట్యాంక్‌ల్లో ఉన్న నీటిని తొలగించి, వాటిని శుభ్రం చేయించారు. మహిళా సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి దోమలు ఎలా వృద్ధి చెందుతాయి, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు అవగాహ కల్పించారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు , ఎంట మాలజిస్ట్ సూపర్‌వైజర్ ఎండీ అబ్దుల్ రజాక్, కమ్యూనిటీ ఆర్గనైజర్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.



పైప్‌లైన్ పనులు జరుగుతున్న చోట ప్రమాదాలు జరగకుండా బోర్డులు ఏర్పాటు చేయిస్తున్న సీఐ శ్రీనివాస్

## వరద నీటి తరలింపునకు పోలీసుల సహకారం

కుత్బుల్లాపూర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురుస్తున్న సమయంలో గాజులరామారం సర్కిల్ పరిధిలోని చంద్రనగర్, శివానగర్, సూరారంల్లో రోడ్లపై వరద నీరు అధికంగా పేరుకుపోతోంది. ఫలితంగా భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పాటు రోడ్లపై ఉన్న గోతుల్లో పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇది గమనించిన జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో మాట్లాడి రోడ్డుపైనీరు నిలుస్తున్న ప్రాంతాల్లో పైప్‌లైన్ పనులను చేయిస్తున్నారు. సిబ్బంది సహకారంతో దగ్గరుండి పనులు సక్రమంగా జరిగేలా చూసుకుంటున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉత్పన్నమవుతున్న ఈ సమస్యను పరిష్కరించేందుకు ట్రాఫిక్ పోలీసులు చొరవ చూపడంపై పలువురు కృతజ్ఞతలు తెలిపారు.


రోడ్డుపై పడేసిన చెత్త

## ఫైన్లు వేసినా మారని జనం తీరు!

- ఆలయ సమీపంలో చెత్త డంపింగ్
- దుర్వాసనతో భక్తుల అవస్థలు

గాజులరామారం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ఆలయానికి వెళ్లే దారి అపరిశుభ్రంగా ఉండటం వల్ల భక్తులు ముక్కు మూసుకొని ఆలయానికి వెళ్లాల్సి వస్తోంది. గాజులరామారం, దేవేందర్‌నగర్‌లోని అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయ సమీపంలో ఉన్న రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇళ్లలోని చెత్తను తీసుకొచ్చి రోడ్డుపై పడేసి వెళ్తున్నారు. దీంతో ఆ ప్రదేశం పందులకు ఆవాసంగా మారుతోంది. చెత్త నుంచి వచ్చే దుర్వాసనతో భక్తులు, స్థానికులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే ఆలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో భవన నిర్మాణ వ్యర్థాలను, ఇళ్లల్లో వెలువడిన చెత్తను రాత్రి సమయంలో ట్రాక్టర్లలో తీసుకొచ్చి పారబోసి వెళ్తున్నారు. దీంతో ఆ ప్రదేశంలో గుట్టలుగా వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల మూగజీవులు అక్కడికి వచ్చి ఆ చెత్తలో ఉన్న ప్లాస్టిక్ కవర్లను తిని అనారోగ్యం పాలవుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. గతంలో ఈ వ్యర్థాలు పారబోసిన వారిని పట్టుకొని జీహెచ్ఎంసీ అధికారులకు అప్పగిస్తే వారికి ఫైన్లు విధించారు. దీంతో కొన్ని రోజులు బాగానే ఉన్నా. ఇటీవల ఈ సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎక్కువగా ఈ వ్యర్థాలు పారబోసిన వారిపై నిఘా పెట్టి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వీధి దీపాల ఏర్పాటు



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని 33వ డివిజన్ ఇందిరమ్మ, రాజీవ్ గృహకల్ప కాలనీలో వీధి దీపాలు వెలగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు విద్యుత్ అధికారులు బుధవారం ఈ కాలనీల్లో నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు.

నిజాంపేట, జూలై 30 (ఆంధ్రజ్యోతి)


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు సమస్యలను వివరిస్తున్న బౌరంపేట గ్రామస్తులు

## ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, జూలై 30 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్టు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బౌరంపేట గ్రామస్తులు బుధవారం ఎమ్మెల్సీని శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి తమ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వెంటనే ఆయన సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.


వినతిపత్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

## నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నాని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయనను కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు కలిశారు. తమ కాలనీలు, బస్తీల్లోని సమస్యలను ఎమ్మెల్యేకు వివరించి, పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని గత పదేళ్లల్లో ఎంతో అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పలు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో రాజీ పడొద్దు

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్


బాస్కెట్‌బాల్ కోచ్ అంజిబాబుతో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్వీ కర్ణన్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 30(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వాహణలో ఏ మాత్రం రాజీ పడవద్దని ఉద్యోగులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. ఈ మేరకు మూసాపేట్ సర్కిల్ కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లో బుధవారం ఆయన పర్యటించారు. మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించి మెరుగైన ఫలితాలు వచ్చేలా చూడాలని జడ్సీ అపూర్వ్ చౌహాన్, డీసీ ఇస్లావత్ సేవకు సూచనలు చేశారు. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల పేరుకుపోయిన వ్యర్థాలు, చెత్తాచెదారంను తక్షణమే తొలగించాలన్నారు. ఇందూ రోడ్డును చూసి మట్టి కుప్పలను తొలగించాలని ఆదేశించడంతో వెంటనే క్లియర్ చేయించారు. జీహెచ్ఎంసీ గ్రౌండ్‌ను చూసి ఇక్కడ క్రీడల గురించి కోచ్ అంజిబాబును అడిగి వివరాలు తెలుసుకున్నారు. దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వాతో పాటు ఫాగింగ్ చేయాలన్నారు. కమిషనర్ రాకతో వెటర్నరీ సిబ్బంది కాలనీలోని కుక్కలను పట్టుకొని తీసుకెళ్లారు. కమిషనర్ పర్యటనతో మా కాలనీకి మంచి రోజులు వచ్చాయని, అడహక్ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవోహెచ్ డా.కార్తీక్, ఎస్ఆర్‌పీ శ్రీనివాస్, పీవో ఇంద్రసేన, కాలనీ అడహక్ కమిటీ సభ్యులు బస్వి అంజిబాబు, బత్తుల హరిబాబు, వానిరెడ్డి లక్ష్మీనారాయణ, పొడుగు అప్పారావు, బత్తుల వేణుబాబు, అల్లం వెంకటేశ్వరరావు, తోట మల్లేశం, తెల్లపల్లి అనిల్, తుమ్మల వెంకటరత్నం పాల్గొన్నారు.

## తాగి డ్రైవింగ్ చేసిన వ్యక్తికి 'సమాజసేవ' శిక్ష

గాజులరామారం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనం నడుపుతూ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన ఓ వాహనదారుడికి మేడ్చల్ కోర్టు ఒక రోజు సమాజ సేవ శిక్ష విధించింది. కోర్టు ఆదేశాల మేరకు జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో సదరు వ్యక్తితో బుధవారం ఉదయం 10 నుంచి 5 గంటల వరకు గండిమైసమ్మ సిగ్నల్ వద్ద సమాజ సేవ చేయించారు. 'మద్యం తాగి వాహనాలను నడపొద్దు', 'హెల్మెట్ పెట్టుకో.. ప్రాణాలను కాపాడుకో' అనే బోర్డులను పట్టుకొని, రోడ్డుపై వెళ్లే వాహనదారులకు రోడ్డు ప్రమాదాల గురించి అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని, మద్యం తాగి వాహనం నడుపుకుంటూ రోడ్డుపైకి వస్తే , వారు ప్రమాదాల బారిన పడటమే కాకుండా ఎదురుగా వచ్చే వారిని కూడా ప్రమాదంలో పడేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ, గమ్యస్థానానికి సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు.


నిందితులను మీడియాకు చూపిస్తున్న సీఐ విజయవర్ధన్, డీఐ అజయ్‌కుమార్

## ఆరుగురు దొంగల అరెస్టు: ఆరు బైకుల స్వాధీనం

పేట్‌బషీరాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఆరుగురు దొంగలను పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్, డీఐ అజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఆసిఫాబాద్ జిల్లా జగన్నాథ్‌పూర్ మండలం, కాగజ్‌నగర్ గ్రామానికి చెందిన మహ్మద్ గౌస్, అదే ప్రాంతానికి చెందిన నవీద్ అబ్దుల్, విజయ్‌దుర్గం, గౌస్‌బాబాషేక్, మహ్మద్ అతీక్ ఉద్దీన్, సోయబ్‌ఖాన్ చిన్ననాటి స్నేహితులు. వీరందరూ 23 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు లోపువారే. విజయ్‌దుర్గం కొన్ని రోజుల క్రితం జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు వచ్చి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. మిగతా వారంతా తమ స్వగ్రామంలోనే ఉంటూ మటన్ షాపుల్లో పని చేస్తున్నారు. కాగా, జల్సాలు చేసేందుకు తమ స్వగ్రామంలో వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో నగరంలో బైక్ చోరీలు మొదలు పెట్టారు. పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో ద్విచక్రవాహనాలు చోరీ అయినట్టు ఫిర్యాదులు రావడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇలా ఉండగా, ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం సుభాష్‌నగర్‌లో తన వాహనం చోరీ అయిందంటూ రాకేష్ పాతారాం అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ టీవీ కెమెరా ఫుటేజీలో ఇద్దరు యువకులు ఆ వాహనాన్ని దొంగిలించినట్టు పోలీసులు గుర్తించి మహ్మద్ గౌస్(23), నవీద్ అబ్దుల్(23)తో పాటు విజయదుర్గం(25)ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వీరు తమతో పాటు గౌస్ బాబాషేక్(24), మహ్మద్ అతీఖుద్దీన్(25), షోయబ్‌ఖాన్(23)లు కూడా ఈ దొంగతనాల్లో ఉన్నారని చెప్పారు. దీంతో వారిని కూడా అరెస్టు చేసి ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో 4, పేట్ బషీరాబాద్, మియాపూర్ పీఎస్‌ల పరిధిలో ఒక్కో కేసు నమోదై ఉన్నట్టు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసులను ఏసీపీ గంగిరెడ్డి అభినందించారు.

## ఉరేసుకొని గృహిణి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఓ గృహిణి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కామారెడ్డి జిల్లాకు చెందిన కె. అనిల్, రవళి దంపతులు బతుకుదెరువు కోసం వలస వచ్చి చింతల్ ఎంఎన్‌రెడ్డి నగర్‌లో ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. అనిల్ అమీర్‌పేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న రవళి బుధవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. అప్పుడు వీరి ఇంటికి వచ్చిన మృతురాలి చెల్లికి తన అక్క ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. వెంటనే 108 అంబులెన్స్‌లో మల్లారెడ్డి ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే రవళి చనిపోయినట్టు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడి మృతి


శివవర్మ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా, గన్నవరం మండలం పిప్పర గ్రామానికి చెందిన శివవర్మ (28) శ్రావణి దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వచ్చి తెల్లాపూర్‌లో ఉంటున్నారు. శివవర్మ ఓ ప్రైవేట్ కళాశాలలో నాన్‌టీచింగ్ స్టాఫ్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 29న ఇతను దేవరయాంజల్ గ్రామంలోని మల్లన్న కాలనీలో తోటలో నివాసముంటున్న తన స్నేహితుడు ప్రవీణ్ దగ్గరకు వచ్చాడు. కొంత కాలంగా శివవర్మ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు, ఈ నేపథ్యంలో మానసిక ఆందోళనతో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. తోటలో పడి ఉన్న అతడిని అక్కడ పని చేస్తున్న వారు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుంచి అక్కడ చికిత్స పొందుతున్న శివవర్మ బుధవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యోగాలు కల్పించడమే 'పీఎం వికాస్ భారత్' లక్ష్యం

- డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు

నిజాంపేట, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాల కోసం ఎదురు చూసే వారికి పరిశ్రమల యాజమాన్యాలకు మధ్య అంతరంగాన్ని తగ్గించేందుకు పీఎం వికాస్ భారత్ రోజ్‌గారి యోజన ఉపయోపడుతుందని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ డి.శ్రీనివాసులు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతినగర్‌లోని ఎలీఫ్‌లో పీఎం వికాస్ భారత్ రోజ్‌గారి యోజన పథకంపై పలువురు పరిశ్రమల నిర్వాహకులు, నిరుద్యోగుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. ఆగస్టు- 2025 నుంచి జూలై-2027 వరకు 3.5 కోట్ల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ముందుకెళ్తోందని, ఇందులో 1.92 కోట్ల మందికి మొదటిసారి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ రాఘవేంద్రనాయక్,అధికారులు సాహు, బాబుల్‌నాథ్ నాయక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన సదస్సును ప్రారంభిస్తున్న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు



సీఐకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నేత ఉమామహేష్ తదితరులు

## 'డబుల్' ఇళ్ల స్కామ్ బాధితులకు న్యాయం చేయాలి: సీపీఐ

జీడిమెట్ల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియో జకవర్గంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల స్కామ్‌లో మోసపోయిన బాధి తులకు న్యాయం చేయాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన శ్రీధర్‌ముదిరాజ్ చేతుల్లో మోసపోయిన బాధితులతో కలిసి సీఐకి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధులతో తనకు సంబంధాలు ఉన్నా యని చెప్పి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని శ్రీధర్ ముదిరాజ్ అనేక మంది నుంచి కోట్ల రూపాయలు వసూలు చేశాడని. వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. అదే విధంగా ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న పెద్దలను పట్టుకుని బాధితులకు న్యా యం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు యేసురత్నం, మండల కార్యదర్శి కె.స్వామి, ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్‌రావు, సీపీఐ నాయకులు మధు, వెంకట్ పాల్గొన్నారు.


నాలా సమీపంలో పేరుకుపోయిన చెత్తకుప్పలు

## తరలింపునకు నోచని చెత్త కుప్పలు!

కుత్బుల్లాపూర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్యనగర్ శివాలయం సమీపంలోని నాలా పక్కన చెత్త కుప్పలు పేరుకుపోయాయి. ఇళ్లలోని చెత్తతో పాటు చెట్లకొమ్మలను అక్కడ పడేయడంతో రోడ్డంతా మురికి కూపంగా మారింది. వర్షాలు కురుస్తుండటంతో చెత్త కుళ్లిపోయి దుర్వాసన వస్తోందని అటుగా వెళ్లేవారు చెప్తున్నారు. ఇక్కడ పడేసిన చెట్లకొమ్మలు వర్షాలకు మళ్లీ చిగురుస్తున్నాయంటే.. వాటిని తరలించాల్సి సిబ్బంది పనితీరు ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు సంబంధిత విభాగం ఉన్నతాధికారులు స్పందించి వ్యర్థాలు, చెత్తను నాలా పక్క నుంచి తరలించా లని ప్రజలు కోరుతున్నారు.

## సెల్‌ఫోన్ల స్నాచింగ్ ముఠా ఆటకట్టు

- ఐదుగురు దొంగల అరెస్టు
- రూ. 3.5 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

జీడిమెట్ల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మహిళలను, అమాయకులను టార్గెట్ చేసుకుని సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలను దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న ఐదుగురు సభ్యుల దొంగల ముఠాను జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ. 3.5 లక్షల విలువచేసే 2 మోటార్ సైకిళ్లు, 9 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి, మద్యానికి బానిసైన కూకట్‌పల్లికి చెందిన ఆర్.వైజయంత్ అలియాస్ వరుణ్(19), జగద్గిరిగుట్ట దీనబంధు కాలనీకి చెందిన ఆర్.శివ(21), అంజయ్యనగర్‌కు చెందిన ఆర్.నరేష్ నాయక్ అలియాస్ నరేష్ (23), కుమార్, వెంకట్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరు రోజూ విజ్ఞాన్‌పురి, సంగీత్‌నగర్, కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట బస్టాప్ ప్రాంతాల్లో సమావేశమయ్యేవారు. గంజాయి తాగి మాదాపూర్, జేఎన్‌టీయూ, ప్రశాంత్‌నగర్, మూసాపేట ప్రాంతాల్లో తిరుగుతూ ఒంటరిగా వెళ్తున్న వారి సెల్‌ఫోన్లు గుంజుకుని పారిపోయేవారు. వాహన చోరీలకు కూడా పాల్పడేవారు. ఈనెల 27వ తేదీ సాయంత్రం 4 గంటలకు డి.అఖిల అనే యువతి షాపూర్‌నగర్‌లోని హాస్టల్‌కు నడుచుకుంటూ వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమె సెల్‌ఫోన్‌ను లాక్కొని ఉడాయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన జీడిమెట్ల పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దొంగతనానికి పాల్పడిన వారిని గుర్తించి రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో చొరవ చూపిన జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్య, డీఎస్ఐ ఎన్. శ్యామ్‌బాబు, ఇతర సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.


నిందితులను, స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు, బైక్‌లను చూపిస్తున్న డీఐ కనకయ్య